క్లుప్తంగా

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ఖలీల్‌వాడి: యువత మత్తు పదార్థాలకు గురి కావద్దని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ అన్నారు. నగరంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో ఆదివారం పీవైఎల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో యువత పెడదారిన పడకుండా ప్రగతిశీల ఆలోచనల వైపు రావాల్సిందిగా కోరారు. నాయకులు ఆల్గోట్ రవీందర్, చెలిమెల రాజేశ్వర్, అనిశ్, నవీన్ కుమార్, సాయగౌడ్, సాయిబాబా, గంగాధర్, కిరణ్, సాయిచందు, ప్రసాద్, డప్పు గంగన్న, మహిపాల్, నసీర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి దూరం



నిజామాబాద్‌అర్బన్: సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని, కార్యకలాపాలను ఉత్సాహంగా పూర్తిచేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. నగరంలోని శ్రావ్యగార్డెన్‌లో ఆదివారం అల్ఫోర్స్ కల్చరల్ ఫీయిస్టా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధ, ఏకాగ్రతతో అధ్యాపకులు బోధించే విషయాలను నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అలరించాయి.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామీణ గ్రంథాలయానికి ఆదివారం డిచ్‌పల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు నర్సయ్య పుస్తకాలను వితరణ చేశారు. నరేష్, యాటకర్ల గణేష్,పురుషోత్తం, గంట సుధాకర్, రవి, బాలాగౌడ్, గంగారెడ్డి,పోశెట్టి, వినీత్, రాజు, దేవిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన నిధులను విడుదల చేయాలి



నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు గతంలో నిధులు మంజూరు కాగా, విడుదల కాలేదని, వెంటనే నిధులను విడుదల చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆయ న ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయ తీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి, సమస్యను విన్నవించారు. వెంటనే మంత్రి మండలానికి రూ. 1.25 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. మండలంలోని కౌల్‌పూర్ గ్రామంలో ఫంక్షన్ హాల్ కోసం రూ. 50 లక్షలు, నందిపేటలోని గౌడ ఫంక్షన్ హాల్‌కు రూ. 25 లక్షలు, పద్మశాలి ఫంక్షన్ హాల్‌కు రూ. 25లక్షలు, మైనార్టీ షాదీఖానాకు రూ. 25లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రికి వినయ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మాక్లూర్: మాణిక్‌భండార్ శివారు ఆర్టీసీ కాలనీలోని శక్తి హనుమాన్ ఆలయ నూతన కమిటీని ఆదివారం కాలనీ అధ్యక్షుడు రాజేంధర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హన్మంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్‌గౌడ్, కోశాధికారిగా రాములను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు రాజేంధర్ వారికి నియామక పత్రాలను అందించి, అభినందించారు. గౌరవ అధ్యక్షుడు సత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రోహిత్, కోశాధికారి సుమన్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, లక్ష్మి, సంయుక్త కార్యదర్శి వేణు, సభ్యులు పుష్పలత, రంగాచారి, నాగభూషణంలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నేతలు

బోధన్: కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఆదివారం కరీంనగర్ క్యాంప్ ఆఫీసులో బోధన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్, జిల్లా ప్రతినిధి అశోక్ గౌడ్ ఉన్నారు. బోధన్ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని వారు మంత్రిని కోరారు.

వైభవంగా బోనాల పండుగ



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు



నగరంలో పెద్ద పోచమ్మ ఆలయానికి బోనాలు తీసుకువస్తున్న మహిళలు

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముదిరాజ్ సంఘం వారు బోనాల పండుగ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్ వద్ద ఉన్న పెద్ద పోచమ్మఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, సంఘ ప్రతినిధులు ఈర్ల సుధాకర్, చింతకుంట సత్యనారాయణ, బలరాం లక్ష్మీనారాయణ, ఈర్ల శేఖర్, వేముల దేవిదాస్, శీల మురళీధర్, భాస్కర్ చినకారి శంకర్, శ్యామ్‌వర్మ, జగన్‌వర్మ, రవివర్మ, ఇసంపల్లి వేణు, గోపి, నాగార్జున్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



ఆలయంలో వద్ద బోనాలతో మహిళలు



నగరంలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

నిత్య జీవితంలో యోగా భాగం కావాలి



ఎమ్మెల్యే ధన్‌పాల్, మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్‌రావును సన్మానిస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్ రూరల్: నిత్య జీవితంలో యోగా భాగం కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో ఆదివారం మహర్షి పతాంజలి యోగా కేంద్రం 17వ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. ఆరోగ్యానికి యోగా, వ్యాయమం ఎంతో మేలుచేస్తుందన్నారు. మహర్షి పతాంజలి యోగా కేంద్ర వ్యవస్థాపకుడు ప్రభాకర్ నగరంలో ఎన్నో యోగా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలతో యోగాసనాలు చేయించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్, దాదాన్నగారి విఠల్‌రావు, మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్‌లను నిర్వాహకులు సన్మానించారు. మాడవిడి వినోత్ కుమార్, కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

డీఎస్ సేవలు చిరస్మరణీయం



నివాళులు అర్పిస్తున్న మున్నూరుకాపు సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: రాజకీయ దురంధరుడు డీ శ్రీనివాస్ స్వాప్నికుడు, మార్గ నిర్దేశకుడు అని, ఆయన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ మున్నూరుకాపు ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట రాజశేఖర్ పేర్కొన్నారు. నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో డీఎస్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు డీఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ కాపులను ఐక్యతతో ముందుకు నడిపారని పేర్కొన్నారు. ఆయన దిగ్గజ నేతగా ఎదిగిన వైనం అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. డీఎస్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది వివరించారు. గౌరవ అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, అబ్బపుర్ రవి, నారాయణరెడ్డి, పెద్దోళ్ల నాగరాజు, సత్యనారాయణ, జనార్దన్, సాయి, అజ్జన్ శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా జగన్నాథ రథయాత్ర



జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

మండలంలోని పెద్దవాల్గోట్ సమీపంలో గల ఇస్కాన్ కృష్ణ మందిరంలో ఆదివారం జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఇస్కాన్ ప్రభుజీ రసానంద ప్రత్యేక పూజలు చేశారు. రథంపై జగన్నాథుడు, బలదేవ్, సుభద్ర ఉత్సవ మూర్తులను ఉంచి ఊరేగించారు. భక్తులు భజనలు, కీర్తనలు ఆలపించారు. - సిరికొండ

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నగరంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



బోర్గాం(పి) చౌరస్తాలో..



సిరికొండలో..

నిజామాబాద్‌నాగారం/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గాల్లోని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను సమితి నాయకులు ఆవిష్కరించారు. నగరంలో అర్బన్ ఇన్‌చార్జి సరికేల పోశెట్టి జెండా ఆవిష్కరణ చేశారు. నగరశివారులోని బోర్గాం(పి) చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి నాగభూషణం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. కేంద్రంలో బిల్లు పెట్టి మాదిగలకు సమానమైన వాటా అందించి న్యాయం చేయాలన్నారు. అలాగే సిరికొండలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ్ జెండా ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రాజేందర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు సంగం కిష్టయ్య మాదిగ, పట్టణ అధ్యక్షుడు శివ మాదిగ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపక్ మాదిగ, నాయకులు మనోహర్, ప్రభాకర్, బాల నర్సయ్య, మహేష్, శంకర్, సంజీవ్, గంజుల రాంచందర్, గిరిబాబు, శిలం యాదగిరి, కదేశి నవీన్, శేఖర్, యమున, సత్యక, అశోక్, రవిశంకర్, ఒడ్డెన్న, వెంకటేష్, లింగం, రాములు, సాయన్న, శ్రీధర్ ఉన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రినగర్ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివానం కోటగల్లి పద్మశాలి సంఘం నల్లహనుమాన్ వీధి తర్ప నెం .11 సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించారు. అధ్యక్షుడిగా భీమర్తి సురేందర్, ప్రధాన కార్యదరి కస్తూరి శ్రీనివాస్, కోశాధికారి సామల ఆశోక్, ఉపాధ్యక్షులు నర్సింలు, సామల రవి, సంయుక్త కార్యదర్శి చింత తిరుపతి , మల్లికార్జున్, ఆర్గనైజర్ బండి శ్రీనివాస్, కస్తూరి శంకర్‌లు ఎన్నికయ్యారు. జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు దీకొండ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మండ్లు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జెటి వెంకటనర్సయ్య, ప్రధాన కార్యదర్శి దశరథం, ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్‌బోర్డు సభ్యుడు దాసరి నర్సింలు, శ్రీకొండ లక్ష్మన్‌బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెంటదత్తాద్రి, గంగాధర్ కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

మిషన్ భగీరథ నీళ్లు వచ్చేదెన్నడు?

- ఏళ్లుగా సుభాష్‌నగర్ కాలనీవాసుల ఎదురుచూపులు
- కనెక్షన్లు ఇచ్చి.. నీటిని సరఫరా చేయని అధికారులు



వృథాగా ఉన్న మిషన్ భగీరథ పైపులు

ఆర్మూర్‌టౌన్: గత ప్రభుత్వం ప్రతి ఇంటికి నల్లా నీరు ఉండాలన్న లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసింది. కానీ పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీవాసులకు ఇప్పటికీ మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం బోరుబావి నీళ్లే తాగుతున్నామంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిచోట మిషన్ భగీరథ నీరు వస్తుంటే తమ కాలనీకి రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మిషన్ భగీరథ పథకంలో కాంట్రాక్టరు ప్రతి ఇంటికి కనెక్షన్ ఇచ్చి వదిలేశారు. కానీ నీటి సరఫరా చేయడం లేదు. కనెక్షన్ ఉన్నప్పటికి నీరు రాకపోవడంతో ఇంకా ఎన్నాళ్లు ఎదురు చూడాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సుమారు వంద కుటుంబాలు వరకు నివసిస్తున్నారు. కానీ ఆ కాలనీలో ఇప్పటివరకు మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో కాలనీవాసులు సురక్షిత జలాలకు దూరమవుతున్నారు. గతంలో స్థానిక కౌన్సిలర్, కాలనీవాసులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన స్పందన లేకుండా పోయింది. కాలనీవాసులు ఇప్పటికి ప్రభుత్వ బోరు, కాలనీవాసులు వేసుకున్న బోరు ద్వారా వచ్చే నీటితో అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి, మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సురక్షిత నీటిని అందించాలి..

ఆర్మూర్ పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తోంది. తమ కాలనీలో ఇంకా ఇప్పటికి భగీరథ నీరు రావడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చూడాలి.

- పోశన్న, సుభాష్‌నగర్ కాలనీ

వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

సుభాష్‌నగర్ : హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరఫున వైద్యవిద్య చదువుతున్న పేద విద్యార్థిని సౌమ్యకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా రూ. 25వేల చెక్కును అందజేశారు. రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, సెక్రెటరీ ప్రశాంత్ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, మహేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్యమి నక్షత్రం సందర్భంగా ఆదివారం చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన మందును పంపిణీ చేశారు. సుమారు 7వేల మంది చిన్నారులకు మందు పంపిణీ చేశామని ఆలయ ప్రధాన ధర్మకర్త నర్సింహారెడ్డి తెలిపారు. కాగా స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీని ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు చిన్నబాబు, ప్రద్యుమ్న, నీలిమా పరిశీలించారు. ప్రతినిధులు రవీందర్ యాదవ్, గంగారెడ్డి, రాజేశ్వర్, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,100	వెండి (కిలో)	93,000
22 క్యారెట్స్	67,432		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	75	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	75
పుదీనా	50	75	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	60	80			

- సుభాష్‌నగర్

మాజీ ఎంపీటీసీలకు సన్మానం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ ఎంపీటీసీలు ఎంసీ గంగా రెడ్డి, మంగ్లారం మహేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముక్తార్‌ల పదవీకాలం ముగియడంతో ఆదివారం వారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తమ పదవీ కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజలకు మాజీ ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మొండి మహేశ్, మాజీ ఉప సర్పంచ్ పిట్ల సత్యంను ముదిరాజ్ సంఘం, వీర సావర్కర్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గౌరాయి రవి, సంటి శ్రీనివాస్, సుంకరి కృష్ణ, గంగన్న, ప్రసాద్, సంతోష్, దత్తు, రవి, దీపక్, సాగర్,గణేష్, శేఖర్ పాల్గొన్నారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని పోచారం ఎంపీటీసీ పద్మ ముత్తన్నను ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. వీడీసీ అధ్యక్షుడు అశోక్, ఇస్తారి, కోలా సాయిలు, కమ్మరి రవి, కట్ట సుధాకర్, సంతోష్, సాయిలు, రాంచందర్, శివ, తదితరులు వున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(తెలుగు)-12.25, 3.50, 7.15, 10.50
స్క్రీన్-2	కల్కి-2898 ఏడీ(తెలుగు) -10.30 కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు) -2.00,5.30
స్క్రీన్-3	కల్కి-2898 ఏడీ (3డీతెలుగు) - 4.05, 07.20, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-2	డెస్పి ఎబుల్ మీ4(3డీ-తెలుగు) - 11.40, 2.00, 4.20, 6.40 డెస్పి ఎబుల్ మీ4(3డీ- ఇంగ్లీష్)- 9.00
స్క్రీన్-3	ఎం.ఎస్.ధోని (హిందీ)- 11.30, 10.45 కల్కి-2898 ఏడీ(తెలుగు)-3.15, 7.00
స్క్రీన్ -4	కిల్(హిందీ)-11.15, 1.45, 8.00, 10.30 - ఎం.ఎస్.ధోని(హిందీ)- 4.15
దేవి	మహారాజ (తెలుగు)
నటరాజ్	కల్కి-2898 ఏడీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)